LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకులలో పదకొండుమంది ఎల్విపిఇఐ శాస్త్రవేత్తలు పేర్కొనబడ్డారు

*స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయ అధ్యయనం*

**స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయం నిర్వహించిన ఒక అధ్యయనంలో ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకులలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలోని ప్రముఖ శాస్త్రవేత్తలు పదకొండుమంది పేర్కొనబడ్డారు.**

**వారి జీవితకాల అనులేఖనాల ఆధారంగా ఆప్థల్మాలజీ రంగంలో ప్రపంచంలోని 2% అగ్రశ్రేణి పరిశోధకుల (లైఫ్ టైం అఛీవర్స్) జాబితాలో ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ)లోని ప్రముఖ శాస్త్రవేత్తలు** ఐదుగురు పేర్కొనబడ్డారు: డా గుళ్ళపల్లి ఎన్ రావు, స్థాపకులు మరియు డిస్టింగ్విష్డ్ చైర్ ఆఫ్ ఐ హెల్త్, డా సావిత్రి శర్మ, డైరెక్టర్ ఎమిరిటస్, లాబొరేటరీ సర్వీసెస్, ప్రొఫెసర్ జిల్ కీఫ్, విజిటింగ్ ప్రొఫెసర్, డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ చైర్ మరియు ప్రొఫెసర్ మొహమ్మద్ జావేద్ అలీ, సీనియర్ ఆక్యులోప్లాస్టిక్ క్లినీషియన్ మరియు శాస్త్రవేత్త. ఎల్విపిఇఐలోని మరో నలుగురు వైద్యులు మరియు శాస్త్రవేత్తలు – డా స్వాతి కలికి, డా రోహిత్ ఖన్నా, డా తారాప్రసాద్ దాస్, మరియు డా సయన్ బసులతోపాటు వీరుకూడా 2021 సంవత్సరంలో ఇటీవలి అనులేఖనాల ఆధారిత 2% అగ్రశ్రేణిలో పేర్కొనబడ్డారు. అదనంగా, ఎల్విపిఇఐ పరిశోధనా విభాగంలో డైరెక్టర్స్ ఎమిరిటస్ డా శివాజీ సిసింతి మరియు ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్ కూడా వరుసక్రమంలో మైక్రోబయాలజీ మరియు బయోకెమిస్ట్రీ & మాలెక్యులర్ బయాలజీలకు ఈ జాబితాలో పేర్కొనబడ్డారు.

ఈ అధ్యయనం మొట్టమొదటిసారి 2020 సంవత్సరంలో ప్రారంభించబడింది. ప్రపంచంలోని అగ్రశ్రేణి 2% ప్రముఖ పరిశోధకులలో జాబితాలో ఎల్విపిఇఐ శాస్త్రవేత్తలు చోటుచేసుకోవడం ఇది వరుసగా మూడో సంవత్సరం. “స్థాపించిననాటినుంచి పరిశోధన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో ఒక అంతర్భాగంగా ఉన్నది. ఎల్విపిఇఐకి 4000కు పైగా ప్రచురణలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి నేత్ర పరిశోధకులుగా ఎల్విపిఇఐ శాస్త్రవేత్తలను చూడటం ఎంతో సంతోషదాయకంగా ఉన్నది.ప్రపంచ నేత్ర పరిశోధకుల జాబితాలో ఉన్న ప్రతి ఒక్కరినీ నేను అభినందిస్తున్నాను,” అన్నారు **డా ప్రశాంత్ గర్గ్, ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు, ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ.**

ఈ అగ్రగామిగా ఉదహరించబడిన శాస్త్రవేత్తల డేటాబేస్ అమెరికాలోని స్టాన్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని శాస్త్రవేత్తల బృందం మరియు నెదర్లాండ్సుకు చెందిన ఒక ప్రచురణ కంపెనీ ఎల్సెవియర్ బివిచే రూపొందించబడింది. గతవారంలో ప్రచురించబడిన స్టాన్ఫర్డ్-ఎల్సెవియర్ నివేదిక ప్రకారం, సి-స్కోర్స్ (స్వీయ-అనులేఖనాలు కాకుండా అనులేఖనాల సంఖ్య) ద్వారా టాప్ 100,000 లేదా 2% లేదా ఆపైన పర్సంటైల్ ర్యాంక్ ఆధారంగా శ్రేణి నిర్ధారణ

జరిగింది. ఇందులో అన్ని విభాగాలలోని 22కు పైగా రంగాలలో మరియు 176 ఉపరంగాలలో విస్తరించి ఉన్న శాస్త్రవేత్తలున్నారు.

జాబితాగురించి మరింత చదవండి: https://elsevier.digitalcommonsdata.com/datasets/btchxktzyw/4

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 41 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.